**VISAKHAPATNAM APARTMENT RESIDENTS' WELFARE ASSOCIATION (VARWA)**

**Greater Visakha Resident Colony Associations' Federation (NIVAS)**

**Visakhapatnam** **Date: 28.12.2024**

**గౌ. ఎ.పి.ఇ.ఆర్.సి. ఛైర్మన్ గారికి,**

విద్యుత్ నియంత్రణ భవన్,

220/132/33/11 కె.వి,

ఎ.పి కార్బైడ్స్ ఎస్.ఎస్ ప్రక్కన,

చిన్న దేవరపాడు రోడ్,

**కర్నూలు - 518002,**

ఆంధ్రప్రదేశ్.

అయ్యా!

**విషయం: 2025-2026 ఆర్థిక సంవత్సరానికి విద్యుత్ DISCOM లు సమర్పించిన ARR మరియు టారీఫ్ ప్రతిపాదలనకు అభ్యంతరములు/సూచనలు.**

01. ఒక పక్క ట్రూ అప్ ఛార్జీలు, FPPCA చార్జీలు వినియోగదారుల పైన బాదేస్తూ, వేరొక పక్క విద్యుత్ చార్జీలను యధాతధంగా ఉంచుతున్నట్లుగా చూపారు. ఇది పూర్తిగా అసత్యం. 2014-2019 వరకు, 2022-2023, 2023-2024 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన FPPCA చార్జీలు అలాగే కొనసాగుతున్నాయి. 2024-2025 కు సంబంధించిన FPPCA చార్జీలు కూడా ఉన్నాయి. ఇప్పటికే వసూలు చేస్తున్న రు. 0.40 ల FPPCA చార్జీలు 2025-2026 లో రద్దు చేస్తున్నట్లుగా ఎక్కడా చెప్పలేదు. అంటే 2025-2026 కు సంబంధించిన FPPCA చార్జీల వసూళ్లు కూడా ఆ తర్వాత సంవత్సరంలో ఉంటాయన్నది స్పష్టమవుతున్నది.

02. 2025-2026 సంవత్సరానికి రెవెన్యూ గ్యాప్ రు.5538.60 కోట్లుగా చూపించారు. ఈ మొత్తాన్ని FPPCA చార్జీల రూపంలో వసూలు చేయరాదని, ఈ గ్యాప్‌ను రాష్ట్రప్రభుత్వమే భరించేలా తమరు ఆదేశించాలని కోరుతున్నాము.

03. Time of day టారీఫ్ విధానం చాలా అన్యాయమైనది. రోజుకు గల 24 గంటలను ముక్కలు చేసి, ప్రజలు అవసరాన్ని బట్టి వాడే విద్యుత్తు పైన Differential tariff వసూలు చేయడం ప్రజలను మోసాగించడమేనని మా అభిప్రాయం. దినం లో 8 గంటలను (6am to 10am & 6pm to 10pm) ఎక్కువ డిమాండ్ కాలం (Peak Hours) గా, మరో 11 గంటలను (10am to 3pm & midnight 12 to 6am) తక్కువ డిమాండుగల కాలం(Off Peak Hours)గా మరో 5గంటలను (3pm to 6pm& 10pm to 12midnight) సాధారణ డిమాండుగల కాలం (Normal Hours)గా వర్గీకరించారు. ఇలా వర్గీకరిస్తూ వినియోగదారులనుండి డిమాండ్ కాలాన్నిబట్టి చార్జీలు వసూలు చేయటానికి DISCOM లు ప్రతిపాదిస్తున్నాయి. అంటే, ప్రజలు అవసరాన్ని బట్టి విద్యుత్ వాడుకోవాలా ? లేక తమరు తక్కువ డిమాండ్ గల కాలంలో తక్కువ టారిఫ్ వేస్తారని నిత్యం గమనం లో పెట్టుకొని, తక్కువ డిమాండ్ కాలంలో విద్యుత్ వాడుకొని, ఇతర కాలాల్లో ఇళ్ళల్లో విద్యుత్ అపు చేసుకొని వుండాలా ? ఇది ప్రజలని మాయ చేసి, వారి వద్ద నుండి డబ్బులు పిండడమేనని స్పష్టం అవుతున్నది. ఈ ప్రతిపాదనను మేము తీవ్రంగా తిరస్కరిస్తున్నాము.

04. DISCOM లు స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ప్రతిపాదించాయి. Time of Day టారిఫ్ విధానాన్ని అమలు చేయటం, చార్జీల వసూళ్ళలో పారదర్శకత లేకపోవటం, ప్రీ పెయిడ్ విధానాన్ని కలిగి ఉండటం తదితర కారణాల రీత్యా స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తున్నాము. విద్యుత్ అనేది టెలిఫోన్ సౌకర్యం లాంటిది కాదు. 2 లేక 3 రోజులు లేకపోయినా సర్దుకు పోవడానికి, విద్యుత్ సర్వకాల సర్వావస్థల యందు అవసరమే. ప్రీపెయిడ్ విధానం పెట్టి, టాప్ అప్ చార్జీలు అయిపోయిన వెంటనే విద్యుత్ అపు చేస్తే, కొన్ని సందర్భాలలో ప్రమాదాలు కూడా జరుగుతాయి. DISCOM లు ప్రతిపాదించిన పద్ధతిలో అయితే, ప్రజలు ప్రీపెయిడ్ టాప్ అప్ ఛార్జీలు ఇంకా వున్నాయా లేక అయిపోతున్నాయా? అని నిత్యం విద్యుత్ నామజపం చేయవలసి వస్తుంది. లేనట్లయితే, ఏ క్షనన్నాయినా కరెంట్ లేని దుస్థితి రావచ్చు. కాబట్టి, ప్రీపెయిడ్ కలిగి వున్న స్మార్ట్ మీటర్లను మేము వ్యతిరేకిస్తున్నాము. పంపిణీ వ్యవస్థను ప్రైవేటీకరించేటందుకే ఈ స్మార్ట్ మీటర్ల ఏర్పాటు చేస్తున్నట్లు అర్థమవుతున్నది. వినియోగదారులకు, విద్యుత్ వ్యవస్థకు కంటకంగా మారే ఈ స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు అనుమతించ వద్దని విజ్ఞప్తి చేస్తున్నాము.

05. గోదావరి గ్యాస్ పవర్ ప్లాంటు (GGPP) కు ఆగస్టు 2022 నుండి కేంద్ర ప్రభుత్వం APM క్రింద సరఫరా చేసే గ్యాస్ ను నిలిపివేసింది. అప్పటినుండి ఆప్లాంట్ నడవటంలేదు. ఆ ప్లాంటు నడపటానికి మార్కెట్ ధరకు గ్యాస్‌ను కొనటానికి అనుమతించమని డిస్కంలు ప్రతిపాదించాయి. అసలే విభజనతో కుంగిపోతున్న రాష్ట్రం, విభజన హామీలు అమలు కాక విభజన భారాలను మొయ్యలేకపోతున్న ప్రజలు. దీనికి తోడు కేంద్రం గ్యాస్ సరఫరాను నిలిపివేయడం. ఈ లోటు భర్తీ చేయడానికి మార్కెట్ ధరకు గ్యాస్ కొని ప్రజలను శిక్షించడం. ఇలా చేసి ఏటా మరో రు.65 కోట్లు (భవిష్యత్ లో ఇంకా పెరుగుతుంది) వినియోగదారుల మీద భారం. ఇలాంటి అన్యాయాల్ని అరికట్టడం మీరు తప్ప ఇంకెవ్వరు చేయలేరు. అందువలన ఈ ప్లాంటు నడపటానికి గ్యాస్ మార్కెట్ ధరకు కొనటానికి అనుమతించవద్దని, ప్లాంటుకు సరిపడా గ్యాసును APM పద్ధతిలో సరఫరా చేసేవిధంగా కేంద్రప్రభుత్వాన్ని ఆదేశించవలసిందిగా కోరుతున్నాము.

06. RE జనరేషన్‌ను Must-Run కేటగిరీ క్రింద ఉంచటం వలన థర్మల్ మరియు జలవిద్యుత్ ప్లాంట్ల పూర్తి కెపాసిటీని వాడుకోలేకపోతున్నారు. ఇది వినియోగదారులకు నష్టంగా మారుతున్నది. అందువలన RE జనరేషన్‌ను Must-Run కేటగిరీ నుండి తప్పించే విధంగా ఉత్తర్వులు ఇవ్వవలసిందిగా కోరుతున్నాము.

07. అవినీతి ఒప్పందాలు చేసుకోవటం, అధికధరకు ఒప్పందాలు చేసుకోవటం, దీర్ఘకాలిక ఒప్పందాలు చేసుకోవటం, ఒప్పంద టారిఫ్ లను మించిన టారిఫ్ తో విద్యుత్ కొనడం, ఒప్పందాన్ని ఉల్లంఘించి SECI నేటికీ విద్యుత్ సరఫరా చేయకపోవటం - వంటి కారణాల రీత్యా 7000 మెగావాట్ల సోలార్ విద్యుత్ కోసం సెకీతో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేయవలసిందిగా కోరుతున్నాము.

08. ఈ అంశంపై జరిగే బహిరంగ విచారణలో పాల్గొనటానికి అనుమతించవలసిందిగా కోరుతున్నాము. ఆన్లైన్ ద్వారా పాల్గొనటానికి లింక్ ఇవ్వవలసిందిగా కోరుతున్నాము.

ఇట్లు

**BB Ganesh, General Secretary, VARWA - 94401 33400**
**Pitta Narayana Murty, General Secretary, NIVAS. 94917 89269**

Address:
B 25, Jeevan Soudha Apartments, MMTC Colony Bus Stop,
Seethammadhara, Visakhapatnam – 530022.